

-నేడు ఆయన వర్ధంతి

# నమస్తే



బాబుగారిబాటలో రేవంత్

NALGONDA | HYDERABAD | VIJAYAWADA | WARANGAL | KHAMMAM | KARIMNAGAR | GUNTUR | PRAKASAM | AMARAVATHI | RAJAMANDRI | KURNOOL | ANANTHAPURAM | TADEPALLIGUDEM | VISHAKAPATNAM |

నల్గొండ గురువారం, ఫిబ్రవరి 22-2024 ఎడిటర్ : పగిడి లక్ష్మీనారాయణ సంపుటి : 7 సంచిక : 27 పేజీలు : 8 వెల : రూ. 2/-


# ఘనంగా అంతర్జాతీయ భాషా దినోత్సవం



**నమస్తే న్యూస్ /కొల్లాపూర్ ఫిబ్రవరి 21** :ు-/కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ భాష దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇటికాల రామరాజు యాదవ్, కళాశాల తెలుగు విభాగం అధిపతి కె జగన్నాథం గారి ఆధ్వర్యం అంతర్జాతీయ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# భావ వ్యక్తీకరణకు మాతృభాష ఎంతో అవసరం



**మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్ :** భావ వ్యక్తీకరణకు మాతృభాష ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల తెలుగు విభాగాధిపతి కె.జగన్నాథం అధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ మాట్లాడుతూ ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాషను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు మాతృభాషను కాపాడుకునేందుకు కృషి చేయాలని కోరారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవ రాయలు అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.